## నామినేషన్‌ల ప్రక్రియ షురూ

**-10వ తేదీ వరకు నామినేషన్‌ల స్వీకరణ**

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్**

2 లో






# మనం మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శనివారం | 4 | నవంబర్ | 2023 | పేజీలు : 7


# నేడు కోనాయిపల్లికి...

**దర్శించుకోనున్న కేసీఆర్, మంత్రి హరీష్**

**నామ పత్రాలకు ప్రత్యేక పూజలు**

**9న నామినేషన్‌ల దాఖలు**



సిద్ధిపేట, నవంబర్ 03, మనం న్యూస్ ప్రతినిధిః సెంటిమెంట్ దేవాలయంగా పేరుగాంచిన కోనాయి పల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి నేడు కేసీఆర్ రానున్నారు. ఏ పని చేపట్టినా కోనాయిపల్లి వెంకటేశ్వ రుని ఆశీస్సులు పొందితే విజయమని బలంగా నమ్మే కేసీఆర్ నమ్మకానికి అనుగుణంగానే ఇప్పటి వరకు చేపట్టిన ప్రతి పనిలోనూ విజయం సాధిస్తూ వచ్చారు. 1985లో తొలిసారిగా పోటీ చేసిన దగ్గరి నుండి కోనాయిపల్లి వెంకటేశ్వరుని పాదాల చెంతన నామినేషన్ పత్రాలుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి కేసీఆర్ నామినేషన్‌లు వేయడం ఆనవాయితీగా వస్తోంది. నాడు సిద్ధిపేట శాసనసభ్యులు గానైనా, తెలంగాణ రాష్ట్ర ఉద్యమం కోసం టీఆర్ఎస్ ప్రకటన చేసిన నాడైనా, తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం, అంతకుముందు జరిగిన ఏ ఎన్నికల్లోనైనా ఎక్కడి నుంచి పోటీ చేసినా ఇక్కడ నామ పత్రాలు స్వామి వారి చెంత ఉంచి ఆశీస్సులు పొందడం కేసీఆర్‌కు కలిసొస్తుంది. ఇప్పటికే

మిగతా 2లో..



కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో కేసీఆర్ (ఫైల్ ఫోటో)



## ప్రాణం పోయే వరకు మీతోనే ఉంటా

- చింతా ప్రభాకర్
- జగ్గారెడ్డి తెలంగాణ ద్రోహి
- బెయిల్ మీద బయట తిరుగుతున్న ఖైదీ రేవంత్
- మంత్రి హరీష్‌రావు

2 లో



# పేదోళ్ల సద్దిబువ్వను

- ఆరు నూరైనా కేసీఆర్ ఓటమి ఖాయం
- ఏమిచ్చినా తీసుకుంటం...కర్రుకాల్చి వాత పెడుతం
- గజ్వేల్ బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్

జగదేవ్‌పూర్, నవంబర్ 03, మనం న్యూస్ః బడుగు బలహీన వర్గాల గొంతును నేను.. పేదోళ్ల మాటను నేను... మొత్తంగా వారి నోట్లో సద్దిబువ్వనవుతానంటూ గజ్వేల్ బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారంనాడు జగదేవ్‌పూర్ మండలం కొండపోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వట్టిపల్లి మీదుగా జగదేవ్‌పూర్ చేరుకున్నారు. జగదేవ్‌పూర్‌లో పార్టీ కార్యాలయం ప్రారంభించి గణేష్‌పల్లి మీదుగా మార్కుక్ వరకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఏడుసార్లు ప్రజల నిర్ణయం కోరా. ప్రతీ సందర్భంలోనూ గుండెల్లో పెట్టుకున్నారు. ఈసారీ ఫలితం ఉంటుంది. కేసీఆర్‌ను ముమ్మాటికీ ఓడించితీరుతామని శపథం చేశారు. గజ్వేల్ నియోజకవర్గ ప్రజల స్పందన చూస్తుంటే విజయం ఎప్పుడో





ఖాయమైంది, సాంకేతికంగా ఋజువు కావాలంటే డిసెంబర్ 3 వరకు ఎదురు చూడాలన్నారు. ఒకనాడు ఎంతో గొప్పగా బతికిన భూస్వాములుగా బతికిన రైతులు నేడు ఆర్ అండ్ ఆర్ కాలనీలో బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారని, మల్లన్న సాగర్‌లో ఎకరాలు

మిగతా 2లో..

# నేడు కోనాయిపల్లికి....

మొదటి పేజీ తరువాయి..

రెండుమార్లు రాష్ట్రంలో అధికారంలో ఉండి రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న సీఎం కేసీఆర్ మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ఎన్నికలకు సిద్ధమవుతున్న వేళ మరోమారు స్వామిని దర్శించుకునేందుకు కేసీఆర్ రానున్నారు. శనివారంనాడు సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులు నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజలు జరిపించి స్వామి వారి ఆశీస్సులు పొందనున్నారు. శుక్రవారంనాడే నామినేషన్‌ల ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ ఈనెల 9వ తేదీన గజ్వేల్, కామారెడ్డి అసెంబ్లీ స్థానాలకు కేసీఆర్ నామినేషన్ వేయనున్నారు.

### సెంటిమెంట్ దేవాలయంగా గుర్తింపు

నంగునూరు మండలం కోనాయిపల్లిలో కొలువైన వెంకటేశ్వర స్వామి అంటే కేసీఆర్‌కు సెంటిమెంటు. 1985 నుండి కేసీఆర్‌కు సెంటిమెంట్ వస్తున్న విధంగానే మంత్రి హరీష్‌రావు కూడా ఇక్కడి నుంచే తొలిపూజ నిర్వహించి ఎన్నికల పోటీకి సిద్ధమవుతూ వస్తున్నారు.

### ఏర్పాట్లు పూర్తి

నామినేషన్ పత్రాల పూజల కోసం కోనాయిపల్లికి కేసీఆర్ వస్తుండడంతో ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశారు.

# నామినేషన్‌ల ప్రక్రియ షురూ



సిద్దిపేట, నవంబర్ 03, మనం న్యూస్ ప్రతినిధిః తెలంగాణలో నామినేషన్‌ల దాఖలు ప్రక్రియ ప్రారంభమైనట్లు, అందులోభాగంగా జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో నామినేషన్‌లు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో సిపి శ్వేతతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామినేషన్ వేయడానికి చివరి తేదీ 10వ తేదీ అని, 13న స్క్రుటినీ, 15వ తేదీన విత్‌డ్రా, 30వ తేదీన పోలింగ్ జరుగుతుందన్నారు. నామినేషన్ విత్‌డ్రా అయిన తర్వాత 2వ ర్యాండమైజేషన్ నిర్వహించి ఉద్యోగులు, ఈవిఎంలను కేటాయిస్తామని, ఎన్నికల కమీషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం నామినేషన్ వేసిన అభ్యర్థి 24 గంటల్లోగా అఫిడవిట్‌ను అప్‌లోడ్ చేయాలని సంబంధిత రిటర్నింగ్ అధికారి అఫిడవిట్‌ను నోటీస్ బోర్డుపై ఉంచుతారన్నారు. ర్యాలీలు, సభలు, వాహనాలు వంటి అనుమతుల కోసం సంబంధిత రిటర్నింగ్ అధికారికి సువిధా యాప్ ద్వారా 48 గంటల ముందు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సి విజిల్ యాప్ ద్వారా ప్రజలు ఎవరైనా ఎన్నికల ఉల్లంఘనపై ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈసారి 80 సంవ్సరాలు నిండిన వృద్ధులు, 40 శాతం దివ్యాంగత్వం కలిగి సదరం దృవీకరణ ఉన్న దివ్యాంగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇంటి వద్దనే ఓటు వేసే అవకాశం కల్పించామన్నారు. సిపి శ్వేత మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాల చుట్టూ పరిసర ప్రాంతాల్లో 100 మీటర్ల దూరంలో 144 సెక్షన్ విధించడం జరిగిందని, నామినేషన్ కేంద్రం వద్దకు మూడు వాహనాలు, అభ్యర్థితో కలిపి ఐదుగురికి మాత్రమే నామినేషన్ కేంద్రంలోకి వెళ్లే అనుమతి ఉందన్నారు. సోషల్ మీడియాను దుర్వినియోగం చేసే వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు.

### వ్యయ పరిశీలకులను కలిసిన కలెక్టర్

ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాల ఎక్స్‌పెండీచర్ అబ్జర్వర్‌గా వెంకటేష్‌బాబు, సిద్దిపేట, హుస్నాబాద్ నియోజకవర్గాల ఎక్స్‌పెండీచర్ అబ్జర్వర్ వివేక్‌కుమార్ సిన్హాలను కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసారు.



# ప్రాణం పోయే వరకు మీతోనే ఉంటా

సంగారెడ్డి, నవంబర్ 03, మనం న్యూస్ః ప్రాణం పోయే వరకు మీతోనే ఉంటా.. మీ సమస్య నా సమస్యగా భావించి పరిష్కరించే బాధ్యత నాది అని బిఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో పోతిరెడ్డిపల్లిలోని పిఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి హరీష్‌రావు హాజరై మాట్లాడారు. జగ్గారెడ్డి తెలంగాణ ద్రోహి అని, ప్రత్యేక రాష్ట్రం వద్దన్నాడని, సంగారెడ్డిని కర్ణాటకలో కలపాలన్నాడని అన్నారు. జగ్గారెడ్డి గత ఎన్నికల్లో చాలా హామీలు ఇచ్చాడనీ, గల్లీకో ఏటియం, మనిషికో కార్డు అన్నాడని, ఇప్పటికీ కార్డులు లేవు, ఏటిఎంలు లేవని విమర్శించారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తెలంగాణ ద్రోహులతో జట్టు కట్టారని, ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన వ్యక్తి రేవంత్‌రెడ్డి అని, సీఎం కేసీఆర్ క్రి మినల్ అని అనడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ గెలవాలంటే కారు గుర్తు మీద ఓటేయాలని, తెలంగాణ ఓడాలంటే రేవంత్‌రెడ్డి క్రిమినల్ గ్యాంగ్‌కు ఓటేయాలని, ఏది కావాలో ప్రజలే





తేల్చుకోవాలన్నారు. పవన్‌కళ్యాణ్ తెలంగాణ వస్తే భోజనం మానేసాడని, ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకకుండా ఈసారి చంద్రబాబు నాయకుడు అసలు పోటీ చేయడం లేదన్నారు. షర్మిల కూడా కాంగ్రెస్ పార్టీకి మద్ధతు ప్రకటించిందని, ఇది తెలంగాణ వ్యతిరేకులతో రేవంత్‌రెడ్డి దోస్తానా అన్నారు. ఈసారి సంగారెడ్డి నుండి చింతా ప్రభాకర్‌ను గెలిపిస్తే అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. అంతకుముందు చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యకర్తలు, అభిమానులు దొరకడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ప్రతి ఒక్కరు ఒక చింతా ప్రభాకర్ కావాలని, తామే అభ్యర్థులుగా పని చేయాలన్నారు. ప్రతి సమస్య నా సమస్యగా భావించి పరిష్కరించే బాధ్యత నాది, మీరే నా బలం, బలగం అన్నారు. ఈ సమావేశంలో టిఎస్ఎంఎస్ఐడిసి ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నరహరి రెడ్డి, డిసిసిబి వైస్ ఛైర్మన్ పట్నం మణాక్యం, సిడిసి ఛైర్మన్ కాసాల బుచ్చిరెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

# పేదోళ్ల సద్దిబువ్వను

మొదటి పేజీ తరువాయి..

కోల్పోయినా కనీసం 400 గజాల స్థలాన్ని కొనలేకపోయారన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంలో ఇబ్బంది పడడం సహజమే. అయితే వారిని కడుపులో పెట్టుకొని చూసుకునే బాధ్యత ప్రభుత్వానికి ఉండొద్దా అన్నారు. 35 వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, రేపు బీజేపి గెలిస్తే ప్రైవేటు కంపెనీలకు దారాదత్తం చేసిన భూములను తిరిగి రైతులకు అందిస్తామన్నారు. గజకర్ణగోకర్ణ విద్యలో కేసీఆర్ ఘనాపాటి. ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలి... ధర్మం మాత్రం తప్పొద్దన్నారు. యాటలు కోస్తే తిందాం.. పైసలిస్తే తీసుకుందాం... యాళ్లకు మాత్రం కేసీఆర్‌కు కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయమన్నారు. తొమ్మిదేళ్లలో ఏ ఒక్కనాడు నియోజకవర్గ ప్రజల కష్టాల్లో పాలుపంచుకోని కేసీఆర్ ఈటల రాజేందర్ రాకతో ఒక్కసారిగా ప్రేమ పెంచుకున్నాడన్నారు. హుటాహుటిన పిలిపించుకొని తప్పు జరిగింది.... మరోసారి ఇలా జరగదంటూ .. అంటున్నాడంటేనే కేసీఆర్‌కు ఓటమి భయం పట్టుకుందని అర్ధమవుతుందన్నారు. బీజేపికి అండగా ఉంటే పథకాలు రావని బెదిరిస్తున్నారని, పథకాలు పొందే హక్కు





రాజ్యాంగబద్ధమన్నారు. గజ్వేల్ ప్రజల నుండి ఊహించని స్పందన వస్తోందని, ముమ్మాటికీ బీజేపిదే గెలుపన్నారు.

### ఘన స్వాగతం

ప్రచారానికి వచ్చిన ఈటల రాజేందర్‌కు స్థానిక బీజేపి నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. చాట్లపల్లి నుండి కొండపోచమ్మ దేవాలయం వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీలో యువకులు పాల్గొనగా మహిళలు మంగళహారతులతో ఒగ్గు కళాకారులు డోలు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. కొండపోచమ్మ దేవాలయంలో పూజల అనంతరం ప్రచారానికి వెళ్లిన ఈటల రాజేందర్‌కు ప్రతి గ్రామంలోనూ బ్రహ్మరథం పట్టారు. తిలకం దిద్దుతూ, పూలు చల్లుతూ తామున్నామంటూ భరోసానిచ్చారు. గజ మాలతో సత్కరించి అండగా ఉన్నామని హామీ ఇచ్చారు. జగదేవ్‌పూర్ మండల కేంద్రంలోనూ ఈటల రాజేందర్‌కు ఘన స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో బీజేపి మేనిఫెస్టో కమిటీ సభ్యులు కప్పెర ప్రసాద్‌రావు, యెల్లు రాంరెడ్డి, నలగామ శ్రీనివాస్, పేర్ల శ్రీనివాస్, కృష్ణమూర్తి, కుడిక్యాల రాములు, గాడిపల్లి భాస్కర్, మాగాడి జశ్వంత్‌రెడ్డి, గురువారెడ్డి, మహేష్, మనోహర్ యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.





# ఇచ్చిన హామీలు విస్మరించిన బిఆర్ఎస్



-ప్రజా సంక్షేమానికి బీజేపి కట్టుబడి ఉంది

-రాష్ట్రంలో కిరాణ సరుకు లేకపోయినా లిక్కర్‌మాత్రం దొరుకుతుంది

-అవినీతి బిఆర్ఎస్‌ను అంతం చేయాలి

-దుబ్బాక బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్‌రావు





దౌల్తాబాద్, నవంబర్ 03, మనం న్యూస్ః రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని దుబ్బాక బిజేపి అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని శౌరీపూర్ గ్రామంలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికి గత ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాతనే మొట్టమొదటిసారిగా రేషన్ కార్డుల గురించి మాట్లాడి ప్రతి గ్రామంలో కనీసం కొన్ని రేషన్ కార్డులు ఇప్పించిన ఘనత ఎమ్మెల్యే రఘునందన్‌రావుకే దక్కుతుందని వారు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపి అధికారంలోకి వస్తే బిసి ముదిరాజ్ బిడ్డను ముఖ్యమంత్రి చేస్తానని ప్రధాని మోదీ తెలిపాడని ఆయన సూచించారు. ఎందరో అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ ఏర్పడితే అది నేడు కేవలం కల్వకుంట్ల కుటుంబానికి అంకితమైంది తప్ప రాష్ట్రం మాత్రం అభివృద్ధి చెందలేదన్నారు. పింఛన్ రావాలన్నా, సంక్షేమ పథకాలు అందాలన్నా అది కేవలం బిఆర్ఎస్ పార్టీ వారికి, వారి అనుయాయులకు మాత్రమే అంతున్నాయి తప్పితే సామాన్య ప్రజానీకానికి అందించని దాష్టీకపు పార్టీ బిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపి పార్టీ ఎల్లప్పుడూ ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని, తమ పర భేదం లేకుండా, కులమతాలకు అతీతంగా అందరికీ సమానంగా సంక్షేమ పథకాలు బీజేపి అందిస్తుందన్నారు. రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుందని, బిఆర్ఎస్ హయాంలో కిరాణ దుకాణాల్లో సరుకులు దొరకకపోయినా లిక్కర్ మాత్రం బెల్టు దుకాణాల్లో 24 గంటలు లభిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గొల్లకురుమలకు గొర్రెలిస్తామని డిడిలు కట్టించుకొని నెలలు గడుస్తున్నా నేటికీ గొల్లకుర్మలకు ప్రభుత్వం గొర్రెలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అంతేకాకుండా రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు రుణమాఫీ చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. బిఆర్ఎస్‌కు రైతులు, ప్రజల పట్ల కపట ప్రేమ ప్రదర్శిస్తుందన్నారు. ఇలాంటి అవినీతి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో అంతం చేసి బీజేపి పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని, బీజేపి అధికారంలోకి వస్తే ప్రజారంజక పాలన, ప్రజా సంక్షేమ పథకాలు అందరికీ అందుతాయన్నారు. అంతేకాకుండా దుబ్బాక నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. అంతకుముందు వివిధ పార్టీల నుండి పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బీజేపిలో చేరగా ఆయన వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కిషన్, ఉపాధ్యక్షులు గడ్డమీది స్వామి కోనాయిపల్లి సర్పంచ్ సురేందర్‌రెడ్డి, బీజేపి సీనియర్ నాయకులు భూపాల్‌రెడ్డి, రామస్వామి గౌడ్, సత్యనారాయణ గౌడ్, లక్ష్మణ్, రమేష్, అనిల్‌రెడ్డి, కోనాపూర్ సర్పంచ్ పంచమి స్వామి తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్‌లో చేరిక

కొండపాక, నవంబర్ 03, మనం న్యూస్ః మండల పరిధిలోని బందారం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపి నాయకులు శుక్రవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుర్గయ్య ఆధ్వర్యంలో ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీలో చేరే వారందరికీ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని, పార్టీ అందరినీ సమానంగా చూస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో బందారం గ్రామానికి చెందిన గంగుల నరేష్ యాదవ్, మిట్టపల్లి రాజు, గొట్టె ప్రభాకర్, మోత్కు మహేష్, దుద్దెడ అజయ్ గౌడ్, చంది రాజేష్, రాములు, అజయ్ యాదవ్, దండ్ల భాను, కెమ్మర ప్రశాంత్, పుల్ల నవీన్ తదితరులు ఉన్నారు.





## యోగా పోటీలకు మర్పడగ విద్యార్థులు ఎంపిక

కొండపాక, నవంబర్ 03, మనం న్యూస్ః స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేటలో ఇటీవల జరిగిన 67వ రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో కొండపాక మండలం మర్పడగ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీల్లో మర్పడగ పాఠశాల విద్యార్థులు నలుగురు పాల్గొనగా అందులో ఇద్దరు జాతీయ స్థాయికి ఎంపికవగా మరో ఇద్దరు విద్యార్థులు ఈవెంట్‌లో ద్వితీయ స్థానం పొందారు. అండర - 17 బాలిలకల విభాగంలో వెన్నెల అనే విద్యార్థిని, అండర్ - 17 బాలుర విభాగంలో దీపక్ అనే విద్యార్థి ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. అదేవిధంగా అండర్ - 14 విభాగంలో భార్గవి, శ్రీవల్లి విద్యార్థులు పోటీల్లో ఉత్తమ ప్రతిబ కనబరిచి ద్వితీయ స్థానం పొందారు. జాతీయ స్థాయి పోటీలు నవంబర్ ఈనెల 23 నుండి 26 వరకు త్రిపుర రాష్ట్రంలో జరగనున్నాయి. యోగా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బైరయ్య, ఉపాధ్యాయులు అభినందించారు. జాతీయ స్థాయి పోటీలకు వెళ్లే విధంగా శిక్షణ ఇచ్చిన పిఈటి ఉపాధ్యాయుడు సతీష్‌ను వారు అభినందించారు.

## మాదిగ, మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి



సిద్దిపేట అర్బన్, నవంబర్ 03, మనం న్యూస్ః ఈనెల 11వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాదిగ, మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్‌లో విశ్వరూప మహాసభ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఎంఆర్‌పిఎస్ స్థాపించి 30 ఏళ్లుగా ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలన్ని డిమాండ్‌ను గుర్తించి ఈనెల 11న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాదిగ, ఉప కులాల విశ్వరూప మహాసభకు ముఖ్య అతిథిగా ప్రధాని మోదీ హాజరవుతారన్నారు. 76 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో ఎన్నో ప్రభుత్వాలు మారాయి, పాలకులు మారారు కానీ మాదిగ ఉపకులాల తలరాత మాత్రం మారలేదన్నారు. ఈనెల 11న జరిగే మహాసభకు జిల్లాలోని మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలు నాయకులు పెద్ద ఎత్తు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెర్క పరశురాం, మల్లుగారి యాదగిరి, పెద్దమాతరి బాబు, మైస రాములు, ముండ్రాతి కృష్ణ, ముక్కపల్లి రాజు, బింగి పవన్ కళ్యాణ్, కొలిమి మల్లేశం, జేరిపోతుల లక్ష్మణ్, పిన్నింటి శ్రీహరి, మాతంగి జితేందర్, కందికట్ల రాజు, లింగంపల్లి రాకేష్, పెర్క ప్రశాంత్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# కల్లబొల్లి మాటలు నమ్మవద్దు

### -అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకే ఓటేయాలి

### -గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

కొండపాక, నవంబర్ 03, మనం న్యూస్‌ః ప్రజల కష్టసుఖాలను కడతేర్చే ముఖ్యమంత్రిగా పేరున్న సీఎం కేసీఆర్‌కు ఓటు వేసి గెలిపించాలని, మతతత్వ బీజేపిని నమ్మవద్దని గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కుకునూరుపల్లి మండలం బొబ్బాయిపల్లి, రామునిపల్లి గ్రామాలలో రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవిందర్, జగదేవ్‌పూర్ వైస్ ఎంపిపి భగవాన్‌లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతతత్వ బీజేపి మాటలు నమ్మి మోసపోవద్దని, తెలంగాణ రైతులు పండించిన పంటలు కొనుగోలు చేయమంటే కొర్రీలు పెడుతున్న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులను దృష్టిలో పెట్టుకొని రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తూ రైతుల పక్షపాతిగా నిలుస్తున్న కేసీఆర్‌ను ఆశీర్వదించి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. కేంద్రంలోని బీజేపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని, కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కుకునూరుపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతగా కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణ, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ అమరేందర్, సర్పంచ్‌లు కోల శ్రీనివాస్, తాడెం దశరథం, కిరణ్‌కుమార్‌చారి,



బచ్చలి మహిపాల్, కోనాయిపల్లి మాజీ సర్పంచ్ మిట్టపల్లి ఋషి, కనకయ్య, పావని కనకరాజ్, ఎంపిటిసిలు హరిత సంతోష్‌రెడ్డి, భూరమైన భూములు గౌడ్, బిసి సంఘం జిల్లా అధ్యక్షులు కందూరి ఐలయ్య, తెరాస సీనియర్ నాయకులు రమేష్‌రెడ్డి, ఆకుల భద్రప్ప, తూము మహేందర్, ఐలమ్ శివ తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

### ఐకేపి కొనుగోలు కేంద్రంలో వడ్లు విక్రయించాలి



మిరుదొడ్డి, నవంబర్ 03, మనం న్యూస్‌ః అక్బర్‌పేట భూంపల్లి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపి కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించుకోవాలని సిఏలు రెడ్డిపల్లి వినోద, మాదిగోనిపల్లి శైలజ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో గ్రామస్తులతో కలిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజాప్రతినిధులకు అనుమతి లేదు కాబట్టి గ్రామంలో కొనుగోలు కేంద్రాలు తామే ప్రారంభిస్తున్నామన్నారు. రైతులు తమ ధాన్యాన్ని కల్లాల వద్ద ఆరబెట్టుకొని ప్రభుత్వం నిర్ణయించిన తమే శాతానికి తగ్గకుండా ఆరబెట్టుకొని తీసుకురావాలన్నారు. రైతులు తమ వెంట బ్యాంక్ పాస్‌బుక్, ఆధార్ జిరాక్స్ తీసుకురావాలన్నారు. ధాన్యం విక్రయించిన 72 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమచేయబడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బట్టికాడి అశ్విని, రెడ్డిపల్లి చన్ని నరసింహారెడ్డి, గోపాల్‌రెడ్డి, లింగాల నరసింహారెడ్డి, చిన్న రాముని కిష్టయ్య, కొండ య్య, పోచయ్య, బాలయ్య, నర్సయ్య, రాములు, నర్సయ్యతోపాటు రైతులు పాల్గొన్నారు.

## కొత్త ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

### ఉనికి కోసమే బిజేపి, కాంగ్రెస్ ప్రచారం

### ఎంపిపి గజ్జల సాయిలు





మిరుదొడ్డి, నవంబర్ 03, మనం న్యూస్‌ః నవంబర్ 30న జరగ బోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ఎంపిపి గజ్జల సాయిలు ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం మిరుదొడ్డి మండల పరిధిలోని చెప్యాల గ్రామంలో కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల్లో జరగని అభివృద్ధి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. దుబ్బాక నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు కారు గుర్తుకు ఓటేసి కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో బీజేపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు వారి పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసమే ప్రచారం నిర్వహిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజలు తమ అమూల్యమైన ఓటును బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు తుమ్మల బాల్‌రాజు, వైస్ ఎంపిపి పోలీస్ రాజులు, మాజీ ఏఎంసి ఛైర్మన్ సత్యనారాయణ, నంట బాపురెడ్డి, చల్లూరి మల్లేశం, గొట్టం బైరయ్య, బాబుకో ఆప్షన్ సభ్యులు హైమద్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## నామినేషన్‌ల స్వీకరణ కేంద్రాల పరిశీలన

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

సంగారెడ్డి, నవంబర్ 03, మనం న్యూస్‌ః రాష్ట్ర శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్ దృష్ట్యా శుక్రవారం ప్రాంభమైన నామినేషన్‌ల స్వీకరణ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ పరిశీలించారు. పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలను సందర్శించి నామినేషన్‌ల స్వీకరణ ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నామినేషన్‌లు సమర్పించేందుకు వచ్చే అభ్యర్థులకు అవసరమైన దరఖాస్తు ఫారాలున సిద్ధంగా ఉంచాలన్నారు. స్వీకరణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. కలెక్టర్ వెంట సంగారెడ్డి రిటర్నింగ్ అధికారి రవిందర్‌రెడ్డి, పోలీస్ అధికారులు, తహసీల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.



## మెడిసిటి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం



కొండపాక, నవంబర్ 03, మనం న్యూస్‌ః కుకునూరుపల్లి మండల పరిధిలోని లకుడారం గ్రామంలో శుక్రవారం మెడిసిటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిభిరాన్ని గ్రామ సర్పంచ్ కందూరి కనకవ్వ ఐలయ్య ప్రారంభించారు. ఈ వైద్య శిభిరంలో బిపి, షుగర్, కంటి పరీక్షలతోపాటు చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజ కుట్టు, గడ్డలు, కణతులు, థైరాయిడ్, గడ్డలు, గర్భసంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు, చర్మ సమస్యలు, మోకాళ్ల నొప్పులు, నడుమునొప్పులు, ఊపిరితిత్తుల వంటి సమస్యలకు పరీక్షించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. వైద్య శిభిరంలో 90 మందికి షుగర్, బిపి పరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఆపరేషన్ అవసరం ఉన్నట్లుగా 35 మందిని గుర్తించామని, వారిని మెడిసిటి ఆసుపత్రికి తరలించి ఉచిత ఆపరేషన్‌లు చేస్తున్నారు. ఈ వైద్య శిభిరంలో వైద్యులు కుష్లురెడ్డి, సంతోష్, నిషాంత్, నర్స్ ఆనంద్, మార్కెటింగ్ సుధాకర్, శేఖర్, నవీన్ పాల్గొన్నారు.

## ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దు: ఏపియం కృష్ణారెడ్డి



మిరుదొడ్డి, నవంబర్ 03, మనం న్యూస్‌ః రైతులు ఆరుకాలం కష్టించి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా నేరుగా కొనుగోలుకేంద్రాల్లోనే విక్రయించుకొని లబ్ధి పొందాలని ఏపియం కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. ఐకేపి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి లబ్ధి పొందాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2203లు, బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2183 అందించడం జరుగుతుందన్నారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేటప్పుడు తమ పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్, ఖాతా జిరాక్స్ తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుష్ప బాగులు, ఎంపిటిసి శ్రీనివాస్, ఏఈఓ నిర్మల, హమాలీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక దమ్ము రాష్ట్రానికి చూపెట్టాలె







**-అవినీతి బిఆర్ఎస్‌ను తరిమికొట్టాలె**

**-అభివృద్ధి చేసే బీజేపిని అక్కున చేర్చుకోవాలి**

**-కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ ఒకేగూటి పక్షులు**

**-దుబ్బాక బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్‌రావు**

దుబ్బాక టౌన్, నవంబర్ 03, మనం న్యూస్ః గత ఉప ఎన్నికల్లో ఎంతో మంది ఊహలను నిజం చేస్తూ బీజేపికి పట్టం కట్టి బిఆర్ఎస్ పార్టీ పట్ల ఉన్న వ్యతిరేకతను రాష్ట్రానికి చాటిన దుబ్బాక ప్రజల ధైర్యం, దమ్ము మరోసారి ఈ ఎన్నికల్లో రాష్ట్రానికి గట్టిగా చూపెట్టాలని, బిఆర్ఎస్‌కు కనీసం డిపాజిట్ కూడా దక్కకుండా చూడాలని దుబ్బాక బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్ రావు సూచించారు. శుక్రవారం రోజున దుబ్బాక మండలంలోని పద్మనాభునిపల్లి, తిమ్మాపూర్ గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలు ఎంపిగా ఉన్న కొత్త ప్రభాకర్‌రెడ్డి దుబ్బాక నియోజకవర్గంలోని గ్రామాల్లోని ఏ ఒక్క సమస్యను పరిష్కరించలే దన్నారు. పద్మనాభునిపల్లిలో ఉన్న పంచాయతీ రోడ్డును ఆర్ అండ్ బి కిందికి తీసుకువచ్చేందుకు కృషి చేశానని, రోడ్డు మంజూరైనప్పటికీ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో రోడ్డు పనులు ఆగిపోయాయని, గెలిచిన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. దుబ్బాక ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్‌ల కోసం గళమెత్తానన్నారు. హరీష్‌రావు పద్మనాభునిపల్లిని దత్తత గ్రామంగా తీసుకున్నారని, ఈ రోడ్డును అభివృద్ధి చేయలేదో ప్రశ్నించాలన్నారు. దుబ్బాక ఒక కన్ను, సిద్ధిపేట ఒక కన్ను అన్న మంత్రి ఇక్కడి అభివృద్ధికి నిధులు ఎందుకు విడుదల చేయలేదో చెప్పాలన్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా బెల్టుషాపులే దర్శనమిస్తున్నాయని, నిరుద్యోగులకు మాత్రం ఈ ప్రభుత్వం ఉద్యోగాలివ్వడం లేదన్నారు. కావున ప్రజలు ఈ అవినీతి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఫామ్‌హౌజ్‌కు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీలకు కట్టుబడే ఏకైక పార్టీ బీజేపి అని, రాష్ట్రంలో అధికారంలోకి రాగానే బిసి అభ్యర్థే ముఖ్యమంత్రి అవుతారన్నారు. కాంగ్రెస్ నూతనంగా ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్య పెట్టేందుకు చూస్తుందని, 2014, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున గెలిచిన ఎమ్మెల్యేలు ఇప్పుడు ఎక్కడ ఉన్నారో ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రజలకు ఆరు గ్యారంటీలు కాదని, కాంగ్రెస్ తరుపున గెలిచిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోనే కొనసాగుతారని ఆ పార్టీ గ్యారంటీ ఇవ్వాలన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఒకే గూటి పక్షులని, కాంగ్రెస్‌కు ఓటేస్తే అది బిఆర్ఎస్‌కే వెళ్లి చేరుతుందన్నారు. తాను గెలిచాకే మెదక్ నుండి ఎల్కతుర్తి వరకు రూ.1600 కోట్ల నిధులతో నేషనల్ హైవేను మంజూరు చేయించడం జరిగిందన్నారు. మాయమాటలు చెప్పే పార్టీలను నమ్మి మోసపోవద్దని, ప్రజా సంక్షేమం కోసం పాటుపడే, అభివృద్ధికి కృషి చేసే బీజేపిని అక్కున చేర్చుకోవాలని సూచించారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటేసి ఆశీర్వదించాలన్నారు. అనంతరం పలువురు యువకులు బీజేపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు అంబటి శివప్రసాద్, బీజేపి దళిత మోర్చ జిల్లా కార్యదర్శి సుబ్బు, బీజేపి మండల ప్రధాన కార్యదర్శి మర్కంటి నరేష్, 65వ బూత్ అధ్యక్షులు రాకేష్, 66వ బూత్ అధ్యక్షులు పాపగారి భావేష్, 67వ బూత్ అధ్యక్షులు కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజ్‌లకు సమన్యాయం చేస్తాం

### మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, నవంబర్ 03, మనం న్యూస్ ప్రతినిధిః ముదిరాజ్‌లకు సమన్యాయం చేస్తామని మంత్రి హరీష్‌రావు అన్నారు. శుక్రవారం ముదిరాజ్ పోరాట హక్కుల సమితి సభ్యులు హరీష్‌రావును కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కోర్టు పరిధిలో ఉండడం వల్ల ఎన్నికల తర్వాత సీఎం కేసీఆర్‌తో చర్చించి పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ పోరాట హక్కుల సమితి రాష్ట్ర అధ్యక్షులు పడిగె ప్రశాంత్, రాష్ట్ర గౌరవ సలహాదారు మిద్దె రవి, ఉపాధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పోటీలకు టెక్నికల్ అఫీషియల్‌గా తోట సతీష్



సిద్దిపేట రూరల్, నవంబర్ 03, మనం న్యూస్ః గోవా రాష్ట్రంలో జరగనున్న 37వ జాతీయ క్రీడా పోటీలలో యోగా విభాగంలో టెక్నికల్ అఫీషియల్‌గా యోగా శిక్షకులు తోట సతీష్ ఎంపికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్‌రావు, ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా తోట సతీష్ మాట్లాడుతూ యోగా వల్ల సమస్త అనారోగ్యాలు నయమవుతాయని, యోగా రంగంలో సిద్దిపేట జిల్లాను జాతీయ స్థాయిలో నిలబెట్టడానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా తోట సతీష్‌ను పలువురు అభినందించారు.



## అభివృద్ధికే మా ఓటు

### హరీష్‌రావుకే ఓటు అంటూ ఏకగ్రీవం

సిద్దిపేట రూరల్, నవంబర్ 03, మనం న్యూస్ః రాష్ట్రానికే తలమానికంగా నిలిపిన సిద్దిపేట ప్రదాత హరీష్‌రావుకే మా ఓటు అంటూ నారాయణరావుపేట మండలం బంజేరుపల్లి గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలిపిన హరీష్‌రావు బంపర్ మెజార్టీ రావాలని, మా ఓట్లన్నీ హరీష్‌రావుకే అంటూ మూకుమ్మడిగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. హరీష్‌రావు కృషితో జాతీయ స్థాయిలో బంజేరుపల్లి గ్రామానికి గుర్తింపు వచ్చిందని, అందుకే మా ఓట్లన్నీ హరీష్‌రావుకే అన్నారు.

# ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయని బిఆర్ఎస్

**-బీజేపితోనే నియోజకవర్గం అభివృద్ధి**

**-భారీ మెజార్టీతో రఘునందన్‌రావును గెలిపిద్దాం**

**-బీజేపి మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు**








మిరుదొడ్డి, నవంబర్ 03, మనం న్యూస్ః బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయకుండా తూతూ మంత్రంగా అమలు చేస్తూ ప్రజలను మోసం చేయడం జరుగుతుందని బీజేపి మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండల కేంద్రంలో బీజేపి నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఉప ఎన్నికల్లో గెలిచినప్పటి నుండి దుబ్బాక నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం గళం విప్పారన్నారు. సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దళితులకు మూడెకరాల భూమి, ఇల్లు లేని నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూమ్, ఇంటికో ఉద్యోగం అని చెప్పి ఇప్పటికీ ఏ ఒక్క హామీని అమలు చేయకుండా తూతూ మంత్రంగా అమలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ఇప్పటికే కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి డబ్బులిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలు మన డబ్బులు మనం తీసుకొని ఓటు మాత్రం పువ్వు గుర్తుకు వేసి భాజపా అభ్యర్థి రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు మల్లేశం, యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, స్వామి, భూపాల్‌రెడ్డి, రమేష్, రాజు, స్వామి, సదానందరెడ్డి, కర్ణాకర్, మధు, సంజీవ్, కుమార్, శేఖర్, బాలకిషన్, లింగం, రాములు, మహేందర్, చంద్రకుమార్, భాస్కర్, పర్శరాములు, రాములు తోపాటు తదితరులు ఉన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

### ఎమ్మెల్యే జగ్గారెడ్డి



సదాశివపేట, నవంబర్ 03, మనం న్యూస్ః రాష్ట్రంలో ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం సదాశివపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పార్టీ పట్టణ మండల కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, వవచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ, కళ్యాణలక్ష్మి కింద రెండు లక్షలు, చదువుకునే విద్యార్థులకు రూ. 5 లక్షలతోపాటు పలు పథకాలు అందిస్తామని వివరించారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఇళ్ల స్థలాల ధృవీకరణ పట్టాలు ఇచ్చిన వారికి పొజిషనింగ్ ఇవ్వడం జరుగుతుందని, ఇల్లు కట్టుకోవడానికి రూ. 5 లక్షలు ఇస్తామన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, సిద్ధన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రామ్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ నాగరాజు గౌడ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృప కుమార్, పార్టీ నాయకులు పట్నం సుభాష్ తదితరులు పాల్గొన్నా.

## ముదిరాజ్ బిడ్డకు టికెట్ కేటాయింపు పట్ల హర్షం

### బీజేపి మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు

### బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్



పాపన్నపేట, నవంబర్ 03, మనం న్యూస్ః తెలంగాణ బీజేపి విడుదల చేసిన మూడవ జాబితాలో మెదక్ నియోజకవర్గ అభ్యర్థిగా ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన పంజా విజయ్ ముదిరాజ్‌ను ఎంపిక చేయడం పట్ల బీజేపి మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం పాపన్నపేట మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌ల పోరాట ఫలితంగానే మెదక్ అభ్యర్థిగా పంజా విజయ్‌ను ఎంపిక చేశారన్నారు. బీజేపి పార్టీ బిసిలకు పెద్దపీట వేస్తుందని, పార్టీని బహుజనులంతా ఆదరించి రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావాని ఆకాంక్షించారు. ముదిరాజ్‌లంతా ఏకతాటిపైకి వచ్చి పంజా విజయ్‌ను గెలిపించుకోవాలని సూచించారు. పంజా విజయ్‌కు టికెట్ కేటాయింపులో సహకరించిన వారందరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పంజా విజయ్ గెలుపు కోసం కృషి చేస్తాం

### పాపన్నపేట మండల బీజేపి నాయకులు



పాపన్నపేట, నవంబర్ 03, మనం న్యూస్ః బీజేపి మెదక్ నియోజకవర్గ అభ్యర్థి పంజా విజయ్‌ను బీజేపి మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ ముదిరాజ్, పార్టీ మండల అధ్యక్షులు వడ్ల సంతోష్‌చారి ఆధ్వర్యంలో కమిటీ నాయకుఉలు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పంజా విజయ్ గెలుపు కోసం కృషి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షులు నీరుడి సత్యం , బీజేవైయం జిల్లా ఉపాధ్యక్షులు నరేష్‌కుమార్, నాయకులు భాగేష్ చోటు, శ్రీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే

# ఆరు గ్యారంటీలు పక్కా అమలు

### -ఇచ్చిన హామీలు అమలు చేయని బిఆర్ఎస్

### -నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి, నవంబర్ 03, మనం న్యూస్ః రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు పక్కా అమలు చేస్తామని నిర్మల జగ్గారెడ్డి అన్నారు. కొండాపూర్ మండల పరిధిలోని గిర్మాపూర్, గారకుర్తి, అలియాబాద్, తొగా రిపల్లిలో కాంగ్రెస్ కార్యకర్తలు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తూర్పు నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో తొమ్మిదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఈ ప్రభుత్వం నిధులు, నియామకాలు, ఉపాధి అవకాశాలు, ఇంటికో ఉద్యోగం, దళితులకు





మూడెకరాల భూమి వంటి హామీలిచ్చి వాటిలో ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. సీఎం కేసీఆర్ తన కుటుంబం తాను ఫామ్‌హౌజ్‌లు నిర్మించుకోవడం కోసమే ప్రభుత్వ పాలన సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో నిరుద్యోగ సమస్య, మహిళలకు భద్రత, హింస రాజకీయాలు కొనసాగినవి తప్ప ప్రజల కోసం ఏ మాత్రం పని చేయలేదన్నారు. కావున ప్రజలు ఈసారి ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలు పక్కా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వై. ప్రభు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, ఎంపిపి మనోజ్‌రెడ్డి, ఎంపిటిసిలు నర్సింహారెడ్డి, సొసైటీ ఛైర్మన్‌లు శ్రీకాంత్‌రెడ్డి, మాణిక్‌రెడ్డి,, సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాల మాటలు ప్రజలు నమ్మరు

### ఇచ్చిన హామీలు అమలు చేయని రఘునందన్‌రావు

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు సిద్ధి భూపతి గౌడ్



మిరుదొడ్డి, నవంబర్ 03, మనం న్యూస్ః బీజేపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు చెప్పే మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని బిఆర్ఎస్ జిల్లా నాయకులు సిద్ధి భూపతి గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపి, కాంగ్రెస్ నాయకుల మాటలు కేవలం వారి రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసమే ఎన్నికల్లో పోటీ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ప్రతిపక్షాల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మళ్లీ నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహారెడ్డి, అరుణ్, మల్లేశం, రాజిరెడ్డి, శంకర్, బాపురెడ్డి, మల్లేశం, బైరయ్య, బాబు, మల్లయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ గ్యాస్ ఫిల్లింగ్ కేంద్రాలపై దాడులు

సంగారెడ్డి, నవంబర్ 03, మనం న్యూస్ః ఎన్నికల నేపథ్యంలో పోలీసుల విస్తృత తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ రూపేష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా జిల్లా సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ మహేష్ గౌడ్ ఆద్వర్యంలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ టీమ్ జిల్లా వ్యాప్త విస్తృత తనిఖీలు చేపట్టారు. నమ్మదగిన సమాచారం మేరకు మదిరె రవిందర్, ఉపసాల గోపాలకృష్ణలు సాయిప్రియ కాలనీ, ముత్తంగిలో రహస్యంగా అక్రమంగా గ్యాస్ ఫిల్లింగ్ చేస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి కమర్షియల్ సిలిండర్‌లు 37 ఖాళీ, 13 కమర్షియల్ ఫుల్ సిలిండర్‌లు, 6 డొమెస్టిక్ ఖాళీ సిలిండర్, 3 డొమెస్టిక్ ఫుల్ సిలిండర్, 100 చిన్న సిలిండర్‌లు, 2 వేయింగ్ మిషన్‌లు, 2 రీఫిల్లింగ్ పైపులు, రూ. 2100 నగదు స్వాధీనం చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు చేసిన వారిపై నిఘా ఉంటుందన్నారు. వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## చింతా ప్రభాకర్ గెలుపుకు కృషి చేయండి

### మంత్రి కేటీఆర్



సంగారెడ్డి, నవంబర్ 03, మనం న్యూస్: బిఆర్ఎస్ సంగారెడ్డి అభ్యర్థి చింతా ప్రభాకర్ గెలుపు కోసం పార్టీ నాయకులు సమిష్టిగా కృషి చేయాలని మంత్రి కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లో శుక్రవారం రోజున మంత్రి కేటీఆర్‌ను ఇంతా ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి జగ్గారెడ్డిని ఓడించేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. ఆయన వెంట టిఎస్ఎంఎస్ఐడిసి ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, డిసిసిబి ఉమ్మడి జిల్లా వైస్ ఛైర్మన్ మాణిక్యం ఉన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తే అడ్డుకుంటాం

### కిసాన్‌సెల్ మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి



పాపన్నపేట, నవంబర్ 03, మనం న్యూస్: కాంగ్రెస్ మేనిఫెస్టోపై బిఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, మరోసారి పునరావృతమైతే ప్రచారాన్ని అడ్డుకుంటామని కాంగ్రెస్ రైతుసంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులకు ఎకరాకు ఏడాదికి రూ. 15 ఇస్తామని చెప్తే మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిలు గ్రామాల్లో రైతులకు అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అబద్ధపు మాటలు చెప్పి ఓట్లు దండుకోవడం బిఆర్ఎస్ నైజాం అన్నారు. ఏడాదికి ఒక్క ఎకరాకు రూ. 15 వేలు ఇస్తారని, ఎన్ని ఎకరాలుంటే అన్ని రూ. 15 వేల చొప్పున కాంగ్రెస్ పార్టీ ఇస్తుందని వెల్లడించారు. బిఆర్ఎస్ నాయకులు మొదట కాంగ్రెస్ మేనిఫెస్టో చదివి ప్రచారానికి రావాలన్నారు. బిఆర్ఎస్ నాయకులకు అబద్ధాలు వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని చెపి నెత్తిపై అప్పు, చేతిలో డప్పు అన్న చందంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు



జగదేవ్‌పూర్, నవంబర్ 03, మనం న్యూస్: జగదేవ్‌పూర్ మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు పైతర నర్సింహారెడ్డి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, గజ్వేల్‌లో సైతం కాంగ్రెస్ పార్టీవిజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పైతార వెంకట్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డిలు చేరగా మండల అధ్యక్షులు కేశిరెడ్డి రవిందర్‌రెడ్డి, పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ నరేందర్‌రెడ్డి, ఎంపిటిసి మహేందర్‌రెడ్డి, మాజీ కొండపోచమ్మ ఛైర్మన్ బత్తుల మల్లేశం, జుర్రు రాజు, రాచకొండ కృష్ణ, క్రాంతి, చందు, నవీన్, చింటు సంపత్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# తొలిరోజు మూడు నామినేషన్‌లు దాఖలు

సంగారెడ్డి, నవంబర్ 03, మనం న్యూస్: సంగారెడ్డి అసెంబ్లీ స్థానం నుండి తొలి రోజైన శుక్రవారం ముగ్గురు నామినేషన్ వేసినట్లు రిటర్నింగ్ అధికారి రవీంద్రారెడ్డి తెలిపారు. మొదటి నామినేషన్ రైతు సమైక్య వేదిక రాష్ట్ర అద్యక్షులు పృథ్వీరాజ్, అనంతరం ప్రజాశక్తి పార్టీ అభ్యర్థి వెంకట్ సమర్పించగా,







స్వతంత్ర అభ్యర్థిగా పట్లోళ్ల సంతోష్‌రెడ్డిలు రిటర్నింగ్ అధికారి రవీంద్రారెడ్డికి తమ నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈనెల 10వ తేదీ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్‌లు స్వీకరిస్తామని అధికారి రవీంద్రారెడ్డి తెలిపారు.

## మీకు సేవ చేసే భాగ్యం కల్పించండి

### మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి నర్సారెడ్డి



జగదేవ్‌పూర్, నవంబర్ 03, మనం న్యూస్: మీకు సేవ చేసే భాగ్యం నాకు కల్పించాలని డిసిసి జిల్లా అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొండపోచమ్మ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జంగంరెడ్డిపల్లి, తీగుల్ నర్సాపూర్, అంతాయగూడ తీగుల్ నర్సాపూర్, చాట్లపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. గత తొమ్మిదేళ్లుగా గజ్వేల్ ప్రాంతం నష్టపోయిందని, అనేక మంది రైతులు భూములు కోల్పోయారని, కాలువల పేరుతో రైతుల పొట్టకొట్టారని గుర్తు చేశారు. నిరుద్యోగులు బిఆర్ఎస్‌ను నమ్మి మోసపోయారని, రాష్ట్రం కోసం ఎంతో మంది విద్యార్థులు ప్రాణత్యాగాలు చేశారన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం నిరుద్యోగులకు ఎలాంటి ఉపాధి అవకాశాలు కల్పించ లేదన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపిస్తే మీకు సేవ చేస్తానని ఆయన కోరారు. ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని మీ ముందుకు వచ్చానని, నన్ను ఆశీర్వదించండి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు రవిందర్‌రెడ్డి, పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ నరేందర్‌రెడ్డి, హనుమంతరెడ్డి, మాజీ కొండపోచమ్మ చైర్మన్ మల్లేశం, ఎంపిటిసిలు మహేందర్‌రెడ్డి, మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సబ్బండ వర్గాల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం

### -కేసీఆర్‌తోనే రాష్ట్రం సంపూర్ణాభివృద్ధి

### -గజ్వేల్ ఏఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్, నవంబర్ 03, మనం న్యూస్: దేశంలో ఎక్కడా లేని విధంగా సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని గజ్వేల్ ఏఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోఇన కోనాపూర్, దాతర్‌పల్లి గ్రామంలో పార్టీ మండల అధ్యక్షులు బెండె మధు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వేళ అవహేళన చేస్తూ ప్రతిపక్ష పార్టీలు పబ్బం గడుపుకుంటున్నాయని, బీజేపి, బిఆర్ఎస్ పాలిత ప్రభుత్వాలు ఏం అభివృద్ధి చేశాయో ప్రజలకు చెప్పాలన్నారు. తెలంగాణ సుభిక్షంగా ఉండాలంటే బిఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని, రాష్ట్రంతోపాటు గజ్వేల్ నియోజకవర్గంలో మళ్లీ భారీ మెజార్టీతో కేసీఆర్ గెలవడం ఖాయమని, గులాబీ జెండా ఎగరడం తథ్యమన్నారు. గజ్వేల్‌ను రోల్‌మోడల్‌గా నిలిపింది కేసీఆర్ మాత్రమే అని, ప్రతిపక్షాలకు గజ్వేల్‌లో ఓటు అడిగే హక్కు లేదన్నారు. కావున ప్రజలంతా ఈసారి ఎన్నికల్లో కేసీఆర్‌ను లక్ష పై చిలుకు మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

# కేసీఆర్ మా పెద్ద కొడుకు

### కారు గుర్తుకే ఓటేస్తాం

### ఎన్నికల ఇంచార్జ్, రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ

జగదేవ్‌పూర్, నవంబర్ 03, మనం న్యూస్: జగదేవ్‌పూర్ మండల పరిధిలోని గోపాల్‌పూర్, తిమ్మాపూర్, అనంతసాగర్ గ్రామాల్లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ నేతృత్వంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఇంటికి వెళ్లినా ప్రతి ఒక్కరు కేసీఆర్ మా ఇంటి పెద్ద కొడుకు అని, ఈసారి ఓటు కేసీఆర్‌కే వేస్తామని ప్రజలు చెప్తున్నారని అన్నారు. ఓటర్లు గజ్వేల్ నియోజక వర్గంలో కేసీఆర్ చేసిన అభివృద్ధి, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను పొందుతున్నారని, వాటి ద్వారానే ఈసారి ఏకంగా లక్ష పై చిలుకు మెజార్టీతో గజ్వేల్‌లో కేసీఆర్ గెలుపు ఖాయమన్నారు. ప్రజలంతా ఏ ఇంటికి వెళ్లినా తమ



ఓటు కారు గుర్తుకే అని ఏకపక్షంగా చెప్పడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ ఛైర్మన్ గుండా రంగారెడ్డి, ఎంపిపి బాలేశం గౌడ్, ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి, జమ్ముల శ్రీనివాస్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.